


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం 15 ఏప్రిల్ 2025 5 పేజీలు



## డంపింగ్ యార్డ్ పొగతో
# స్థానిక ప్రజలు అస్వస్థత
### - ఆస్పత్రికి తరలింపు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగర శివారులోని డంపింగ్ యార్డ్‌లో ఆదివారం రాత్రి విపరీతమైన పొగ మంటలు రావడంతో స్థానిక ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. 10వ డివిజన్‌లోని 300 క్వాటర్స్, బీడీ వర్కర్స్ కాలనిలో, పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. సీపీఎం నగర కార్యదర్శి బెజుగాం సుజాత అక్కడి ప్రజలు వద్దకు వెళ్లి పరిశీలించగా దాదాపు 9గంటల నుంచి 1.30 గంటల వరకు ప్రజలతో ఉండి వారి ఇబ్బందులను గుర్తించారు. అక్కడ ఉన్న వృద్దులు, చిన్న పిల్లలు శ్వాస ఇబ్బంది సమస్యలతో బాధ పడ్డారు. అలాగే రాత్రి 1.30 గంటల వరకు ఇంట్లో పడుకోలేక అవస్థలకు గురై దాదాపు పది మంది వరకు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేరారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వారిని పరమర్శించిన సీపీఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ (మిగతా 2లో)





## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు
# పంపిణీ చేసిన పోచారం.

**సూర్య- బాన్సువాడ**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఆయన నివాసంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజక వర్గంలోని 75 మందికి ముఖ్యమంత్రి సహాయ నిది రూ 20,38,500 చెక్కులతో పాటు బొర్లం క్యాంప్, బీడీ వర్కర్స్ కాలనీ లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ బిల్లు చెక్కులను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు తోకలిసి ఆయన పంపిణీ చేశారు. మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. బాన్సువాడ గ్రామీణ మండలం 17 మంది CMRF లబ్ధిదారులకు రూ 4,14,000, బాన్సువాడ మున్సిపాలిటీ ఒక్క లబ్ధిదారునికి 14,000, బిర్కూర్ మండలం 06 మంది లబ్ధిదారులకు రూ 2,08,500, నసురుల్ల బాద్ మండలం 06 మంది లబ్దిదారులకు 2,49,000, కోటగిరి మండలం 15 మంది లబ్ధిదారులకు రూ 4,16,000, పోతంగల్ మండలం 08 మంది లబ్ధిదారులకు రూ 2,40,000,రుద్రూర్ మండలం 02 మంది లబ్ధిదారులకు రూ 80,000, వర్ని మండలం 04 మంది లబ్ధి దారులకు రూ 86500, చందూర్ మండలం 05 మంది లబ్ధిదారులకు (మిగతా 2లో)



## జిల్లా ఎస్పీ కార్యాలయంలో
# ఘనంగా అంబేద్కర్ ఉత్సవాలు
### - పాల్గొన్న ఎ ఎస్పీ చైతన్య రెడ్డి అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం రోజున జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఆదేశాల ప్రకారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ చైతన్య రెడ్డి తో పాటు అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతరత్న ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త సంఘ సంస్కరణ అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ (మిగతా 2లో)





# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
### - నివాళులర్పించిన అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా గ్రంధాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. సోమవారం డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధి కేంద్రంలోని జిల్లా , అదనపు కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా గ్రంధాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ (మిగతా 2లో)



# పెళ్లి ఇంట్లో విషాదం
### - కొడుకు పెళ్లి రోజు విద్యుత్ షాక్ తో తండ్రి మృతి

**సూర్య రాజంపేట**

కొడుకు పెళ్లి రోజున విద్యుత్ షాక్‌తో తండ్రి మృతి చెందిన సంఘటన రాజంపేట మండలం శివయ్యపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే శివయ్య పల్లి గ్రామానికి చెందిన గజ్జల వెంకటి(58) తన కుమారుడు నరేష్ పెళ్లి సోమవారం జరగాల్సి ఉంది. ఈ సందర్భంగా (మిగతా 2లో)



# అంబేద్కర్ అందరివాడు

## - రాజ్యాంగ నిర్మాతకు పలు పార్టీ నాయకులు ఘన నివాళి
## - పోల్కంపేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**సూర్య,లింగంపేట్**
అంబేద్కర్ అందరివాడని వక్తులు కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్,బిజెపి పార్టీల నాయకులు పూల మాల లు వేసి ఘననివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నార గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాలొ న్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ,అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని అంబేద్కర్ అని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రచించిన గొప్పవ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.వీరితోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ వాదులు,సంఘ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు.పోల్కంపేట్ గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సంఘ సభ్యులు బస్టాండ్ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ చేసి గ్రామస్తులకు అన్నసంతార్పనం ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఎంపీడీవో మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ సంఘ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత,గాయకునికి ఘనంగా సన్మానం

**సూర్య రెంజల్**



ప్రముఖ రచయిత, గాయకుడైన టువంటి వరికుప్పల యాదగిరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా సన్మానం చేపట్టారు. సోమవారం మండలంలోని తాడిబిలోలి గ్రామ మాజీ సర్పంచ్ తెలంగాణ శంకర్ ఆధ్వర్యంలో రచయితకు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి, పూలమాల శాలువతో కుటుంబ సమేతంగా సన్మానం చేపట్టారు. మండలంలోని సాటపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల యాదగిరి కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణలోని మరో రచయితగా, గాయకుడిగా ఫిలిం ఇండస్ట్రీకి పరిచమైన ఘనత రెంజల్ మండలానికి అదృష్టం దక్కిందని మాజీ సర్పంచ్ కొనియాడారు. రచయితగా ఎన్నో సినిమాలకు పాటలను మరియు గాయకునిగా చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల సాయరెడ్డి, బాబు నాయక్, అన్వర్, అబ్బన్న, సద్దాం ఉన్నారు.

## అదృశ్యమైన ఇద్దరు యువతులు

**సూర్య- నవీపేట్**



మండలంలో ఇద్దరు యువతులు ఈనెల 10న ఇంట్లో నుండి వెళ్లి అదృశ్యం అయ్యారని ఎస్ఐ వినయ్ కుమార్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అభంగపట్నం గ్రామానికి చెందిన సవిత (15), అంకుశ (16) అనే ఇద్దరు యువతులు కుటుంబ సభ్యులతో కలిసి పాత డబ్బాలు, ప్లాస్టిక్ సామాన్లను ఏరుకుంటూ జీవనం సాగిస్తుంటారు. రోజు మాదిరి ఈనెల 10న డబ్బులు, ప్లాస్టిక్ సామాన్లు ఏరుకొని రావడానికి వెళ్తున్నామని ఇంట్లో చెప్పి వెళ్లిన ఇద్దరు ఇంటికి తిరిగి రాకపోయేసరికి చుట్టు ప్రక్కల గ్రామాలతో పాటు బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. సవిత ఛాయ నలుపు ఉండి చీర కట్టుకొని ఉంటుందని, అంకుశ తెలుపు రంగులో ఉండి పంజాబీ డ్రెస్ ధరించి ఉంటుందని ఆయన తెలిపారు. వారి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించగలరని కోరినారు. అంకుశ తల్లి గంధం బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సామాజిక శాస్త్రాల మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ల ఆధ్వర్యంలో, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వ ప్రసాద్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి లెఫ్ట్నెంట్ డాక్టర్ సుధాకర్ , ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఎన్ రాములు, అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి రాజగంభీర్ రావు, డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ బి శారద, అధ్యాపకులు కవిత,సత్యశ్రీ, విద్యార్థిని విద్యార్థులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన పోచారం.

(మొదటి పేజీ తరువాయి)

రూ 2,21,000,మోస్రా మండలం 11 మంది లబ్ధిదారులకు రూ 1,09,500, మొత్తం నియోజక వర్గం లో 75 మంది %జవీ=ళీ% లబ్ధిదారులకు రూ 20,38,500, అందించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ బిల్లు చెక్కుల వివరాలు ఇల ఉన్నాయి.బాన్సువాడ పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీ లబ్ధిదారులకు రూ 26,13,785, బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం క్యాంప్ లబ్ధిదారులకు రూ 47,20,000 అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులతో పాటు, ఆయా మండలాల ప్రజా ప్రతినిధిలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**సూర్య - మోపాల్**



డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134 జయంతి వేడుకల సందర్భంగా నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అంబేద్కర్ ఫోటోకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అంబేద్కర్ సామాన్య నిరు పేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధా శక్తులతో సమాజంలోని రుగ్మా తలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడు. దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి సమాజంలోని అంటరాని తనం మరియు అసమానతలను రూపుమాపుటకు ఎంతో తోడ్పాడిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని చేప్పారు. రాజ్యాంగ నిర్మాత దేశానికి అందించిన సేవలు మరువరానివని ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజా స్వామ్య విలువలను పెంపొందించింది. దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పతకాల గురించి విస్తరంగా ప్రచారం చేసి వాటిని సద్వినియేగపరిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆదరంగానే ప్రస్తుతం దేశంలో చట్టాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని, అగ్ర వర్ణాల దాడులకు గురైన బాలికలకు సత్వారన్యాయం అందించుటకు పోలీస్ శాఖ నిరంతరం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డిసిపి స్పెషల్ బ్రాంచ్, శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శైలం, అఫిస్ సూపరిడెంట్ శంకర్, బషీర్, వనజరాణి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోమ్ గార్డ్సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**సూర్య రాజంపేట**



రాజంపేటః రాజంపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాజంపేటలో అంబేద్కర్ ఉత్సవాల్లో. భాగంగా ఎస్సై పుష్పరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులుల అర్పించారు. సాయంత్రం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున బైకు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు.

## డంపింగ్ యార్డ్ పొగతో స్థానిక ప్రజలు అస్వస్థత.

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల లో డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదం జరగడంతో 6వ నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ వచ్చి 15 రోజుల్లో ఈ పొగ సమస్య నుంచి బయట పడే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తాం, మీకు రక్షణ కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆదివారం విపరీతమైన మంటలు చెల రేగి పొగ రావడంతో అక్కడి ప్రజలు ఆస్పత్రి పాలు అవుతున్న పట్టించు కోవటం లేదని అన్నారు. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందిం చాలి. సమస్యను పరిష్కరించాలి. లేదంటే పెద్ద ఎత్తున మున్సిపల్ అఫిస్ ను స్థానికులతో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బస్తి వాసులు భూలక్ష్మి, సోని, లక్ష్మి, కవిత, లావణ్య, మనమ్మ, రూప, విజయ, శ్రీధర్, గంగాధర్, సంతోష్, కళ్యాణ్, కిరణ్, యోగి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి రాజ్యాంగ శిల్పి అనగారిన వర్గాలకు అభ్యున్నతికిఆయన చేసిన సేవలు అవిశ్రాంత కృషి మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని ఆ మహనీయుల ను స్మరిస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనము ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ యువత అంబేద్కర్ జీవితం మరియు బోధనల నుండి ప్రేరణ పొంది రాజ్యాంగం లో పొందుపరచబడిన సమానత్వం స్వేచ్ఛ సోదర భావం యొక్క విలువలను నిలబెట్టడానికి కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య ఇన్స్పెక్టర్ జార్జ్ అర్ ఐ కృష్ణ ఆర్ ఎస్ ఐ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేసి, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఈ.డి ఎస్ సి కార్పొ రేషన్ దయానంద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య మరియు మాదిగ విద్యార్థి ఉద్యమ నాయకుడు గద్దం సంపత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ బాగయ్య, వివిధ సంఘాల నాయకులు సహాయ సంక్షేమ అధికారి వెంకటేష్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ అధికారులు మరియు కళాజాత బృందం పాల్గొన్నారు.

## పెళ్లి ఇంట్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

పెళ్లి పనుల్లో భాగంగా స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెళ్లి ఏర్పాట్లు ఆదివారం రాత్రి నుండి చేస్తున్న తరుణంలో రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఫంక్షన్ హాల్ లోని నిచ్చెనను ప్రహరి గోడ వైపు తరలిస్తు ఒడగా విద్యుత్ వైర్లకు తగిలి షాక్ కు గురై మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఉదయం తన కుమారుడి పెళ్లి జరగాల్సి ఉండగా ఇలా విద్యుత్ షాక్కు గురై తండ్రి వెంకట్ మరణించడంతో కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా హాస్పిటల్ తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పుష్ప రాజు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు

**సూర్య మోర్తాడ్**



భారత రాజ్యాంగాన్ని రచించడంతో పాటు బడుగు, బలహీన, వర్గాల జీవితాలను మార్చడం కోసం, అలుపెరుగని పోరాటం చేసిన, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యం నారాయణ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా క్లబ్ సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పబ్బ సంజీవ్, భోగ ఆనంద్, మామిడాల మనోహర్, కడపటి రాజేశ్వర్, నిమ్మ రాజారెడ్డి,వాంకరి శ్రీనివాస్, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 135 యూనిట్ల రక్తసేకరణ

## - రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం
## - జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరి ంచుకొని తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగింది అని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయ క్ తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభిన ందించడం జరిగింది.రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదా నానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు,ఈ శిబి రం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు,జమీల్ హైమాద్,శివాజీ లకు తలసే మియా పురస్కారా లను అందజేసి సన్మాని ంచడం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించ డమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామి,ఎస్సై వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కపిల్ రెడ్డి లను ప్రత్యే కంగా అభినందించడం జరిగింది.ఈ సందర్భం గా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఒక మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని ఇప్పటివరకు ఎక్కడ సేకరించడం జరగలేదని అలాంటి గొప్ప సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన వారందరికీ,జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నాలుగు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని, భారతదేశంలోనే తలసేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కూడా కామారెడ్డి జిల్లాకి దక్కిందని దీనికి గాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా చోటు తగ్గించుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ,మాజీ సర్పంచ్ సంజీవులు,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కొంగల వెంకటి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మండల చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి,సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,యూత్ సభ్యులు చిరంజీవి,మహిపాల్,సంతోష్,సంజీవులు,సురేష్,ర వి,టిఎన్ జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం,డిటిఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్,కార్యదర్శి దేవ్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిలా కేంద్రంలోని అశోక్ నగర్ వాసవి ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేయటం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందనీ కొనియాడారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు


**సూర్య బోధన్**



బోధన్ మండలం సాలూర గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేకంగా జలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పలువురు యువకులు అంబేద్కర్ చిత్రపటాలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు .గ్రామంలో పండుగ.వాతావరణం నెలకొంది.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**సూర్య బిక్కనూర్**



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ చెప్పారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## బోర్లంలో అంబేద్కర్ జయంతి

**సూర్య బాన్సువాడ**




బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నల్లోల సాయిలు, సెక్రెటరీ మన్నె అనిల్ కుమార్, పట్లోళ్లదేవేందర్ రెడ్డి, మన్నె విట్టల్, జిపి స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు,సెక్రెటరీ సాయికుమార్, మాజీ ఉపసర్పంచ్ మమ్మాయి కాశీరాం, కాపర్తి శివరాజు, మమ్మాయి లక్ష్మణ్,సయ్యద్ మంజూర్, కల్లూరి రాజారాం,మన్నె నాగభూషణం,డాక్టర్ సాయిలు, మన్నే చిన్న సాయిలు, బేగరి వెంకటరత్నం,గడ్డమీది నాగరాజ్ ఐకెపి సాయిలు, దంతులవినయ్ దొంతులరాజకుమార్, దొంతులనరేష్,చిన్న గంగారం, గడ్డమీదిబుజ్జన్న,పోతురాజులింగం,కమ్మరి నర్సింలు, కొత్తపల్లి సాయిలు, నల్లోలభాస్కర్ మన్నెచిన్న విట్టల్, మద్దెల చెరువుగంగారం, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బహుజనుల ఆశాజ్యోతి అంబేద్కర్

**-బీఎస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వసంత**

**సూర్య, కామారెడ్డి జిల్లాప్రతినిధి**



అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బీఎస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వసంత అన్నారు. అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని ఆమె సోమవారం కామారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వీరి వెంట జిల్లా మహిళా కన్వీనర్ శమంత తదితరులు ఉన్నారు.

## ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో134వ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ప్రకాష్, మాజీ సర్పంచ్ శ్రావణ్, మాజీ ఎంపిటిసి రమణ, గ్రామపంచాయతీ సెక్రెటరీ గీత, లక్ష్మి ,సంతోస్ పటేల్,ప్రశాంత్,జ్ఞానేశ్వర్ గౌడ్, వేణు, షాదుల్ల, ఆరిఫ్, మహ్మద్, రాజు, రాములు, జగన్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**సూర్య బోధన్**



మండలం బోధన్ టోన్ బోధన్ మండల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేకంగా జలాభిషేకం నిర్వహించారు.అనంతరం మహిళలు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పలువురు యువకులు అంబేద్కర్ చిత్రపటాలతో నెలకొంది.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు పలు పార్టీ నాయకులు ఘన నివాళి

**-పోల్కంపేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**సూర్య, లింగంపేట్**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని సోమ వారం లింగంపేట్ మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించా రు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నార గౌడ్,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొ న్నారు.వీరితోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ వాదులు,సంఘ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు.



పోల్కంపేట్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని అంబే ద్కర్ సంఘ సభ్యులు బస్టాండ్ ప్రాంత ంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసి గ్రామస్తులకు అన్నసంతార్పనం ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి లు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ సంఘ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రెడా ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు

**- పాల్గొన్న క్రెడా అధ్యక్షులు నరసయ్య గౌడ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవల పర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ (క్రెడా) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కామా రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద క్రెడా అధ్యక్షులు నర్సా గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షుడు నర్సా గౌడ్ అలాగే ప్రధాన కార్యదర్శి రామ్ చందర్ నాయక్ , క్రెడా సభ్యులైనటువంటి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి ,సొసైటీ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, దేవసేన ,బంగారు దాసు ,రమేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ,ప్రేమ్ నాయక్, రాధా కిషన్ రెడ్డి ,రామా గౌడ్, ప్రకాష్ ,దినేష్ మరియు క్రెడా సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**సూర్య బిక్కనూర్**



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికి వివరించాలని, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమే ష్ చెప్పారు. సోమవారం మండల ంలోని పెద్ద మల్లరెడ్డి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నాయ కులతో కలిసి నిర్వహించారు. అనంతరం బిజెపి చేపట్టిన గావ్ చలో– బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బూత్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని విశ్వగురువు చేయడమే పార్టీ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్య దర్శి రాయపల్లి సంతోష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు అత్తిలి తిరుమలేష్, యాదగిరి గౌడ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో పేదలు సంతృప్తి

**సూర్య ,భీమ్‌గల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీతో లబ్ధిదారులు సంతృప్తితో ఉన్నారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. భీమ్‌గల్ మండలంలోని మెండోరా గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన పందిరి విజయలక్ష్మి బాలకిషన్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి రేషన్ బియ్యంతో వండిన భోజనాన్ని గ్రామస్తులతో కలిసి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉగాది నుండి అమలుపరుస్తున్న సన్న బియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరంగా మారిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట మొదటిసారిగా పేదల ఇంట్లో ప్రతిరోజు పండగ ఉండాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. పేదలు కడుపునిండా తిని వారి కళ్ళలో వెలుగులు చూడాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొని పేద ప్రజలందరి ఆకలి తీరుస్తున్నారని అన్నారు. నాణ్యమైన మంచి బియ్యాన్ని రేషన్ షాపులలో పంపిణీ చేస్తున్నామని ప్రజలందరికీ సన్న బియ్యం అందుతున్నాయని రేషన్ బియ్యంతోనే వంటలు చేసుకొని తింటున్నారని తెలిపారు. కాని ప్రతిపక్ష నాయకులు బియ్యం కాదు నూకలు పంపిణీ చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారి ఆరోపణలు అర్ధరహితమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు ఏవైనా అనుమానం ఉంటే బాల్కొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోకైనా రావాలని,ఏ లబ్ధిదారుడి ఇంటికైనా వెళ్లి వారి ఇంట్లో అన్నం ఏ విధంగా ఉందో చూద్దామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య,డిసిసి డిలిగెట్ రమేష్,ఎస్సి సెల్ అధ్యక్షుడు అనంతరావ్,బిసి సెల్ అధ్యక్షుడు రాజు,నాయకులు మలెల్ల లక్ష్మణ్,కన్నె సురేందర్,నల్లూరి శ్రీను,పల్లె శేఖర్,వాక మహేష్,సతీష్, సుంకరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**సూర్య- బిక్కనూర్**



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, సర్కిల్ ఇన్ స్పెక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించిన ప్రజా ప్రతినిధులు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి భాగంగా కార్యక్రమంలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, ఏ డి ఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారిని శోభ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్ కుమార్, లత,ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఆయన అంటరానితనం మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి. అంబేత్కర్ రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటికి చేర్మెన్ గా పనిచేశారు. ఆయన రాజ్యాంగంలో సమానత్వం సామజిక న్యాయం మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలను పొందుపరిచారు.లి ఆయన రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం మరియు అభివృధికి హామీ ఇచ్చారు. ఆయన చూపిన బాటలో వీలైనంత వరకు పని చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి. రాజ్యాంగ నిర్మాత డా" బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్బంగా ఆ సమతా మూర్తికి ఘన నివాళులు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జనసమితినాయకులు పుల్ సింగ్ రవి రాజు బీసీ ఎస్సీ ఎస్టీ మరియు వివిధ కుల సంఘ నాయకులు క్యాతం సిద్దారాములు గణేష్ నాయక్ నాగరాజు రాజేందర్ వినోద్ నాయక్ జబ్బార్ నాయక్ మొదలగువారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కునివాళులు అర్పించిన పోచారం

**సూర్య బాన్సువాడ.**



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య- నవీపేట్**



నాళేశ్వర్, నాగేపూర్, నందిగాం, తడగాం, యంచ, నవీపేట్ తో పాటు మండల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ. అనుగారిన వర్గాల సంక్షేమం, మహిళా సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని పేర్కొంటూ, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాతే కాదు, సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్తగా ఆయన పాత్ర అపురూపమైనది. సమాజంలో అణగారిన వర్గాలపై ఉన్న వివక్షను తొలగించేందుకు జీవితాంతం కృషి చేశారు. విద్యకు విశేష ప్రాముఖ్యత ఇచ్చిన ఆయన సామాజిక, సమానత్వానికి శాశ్వత మార్గం ఏర్పరిచే రాజ్యాంగాన్ని దేశానికి అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ ఉపాధ్యక్షులు జంగిటి రామచందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్, బిజెపి మండల అధ్యక్షులు ద్యాగ సరిన్, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, వడ్డే రవి, పెద్దోళ్ళ పోశెట్టి. సుధాకర్, రాజశేఖర్, దేవేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరులో రసవత్తరంగా కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మల్లూరు గ్రామంలో సోమవారం జరిగిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. ఈ కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు మల్లయోధులు జిల్లా నుండి కాకుండా పక్క జిల్లాల నుండి భారీగా తరలి రావడంతో కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. కుస్తీ పోటీలో గెలుపొందిన విజేతలకు డబ్బులను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ పెద్ది అంజయ్య, బుడిమి శ్రీనివాస్, శేఖర్, లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శివ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఎందరో బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని, రాజకీయాల్లో కూడా అణగారిన వర్గాలు ఉన్న స్థానానికి ఎదుగుతున్నాయని, ఒక దళిత కుటుంబాలే కాకుండా మధ్యతరగతి ఉన్నత కులాల కూడా ఆయన రాసినరాజ్యాంగం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెల మురళి, ముస్కు మోహన్, దండ బోయిన ఆశన్న, ప్రసాద్ గౌడ్, బోడ గణేష్, సంగెపు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసి వైస్ చైర్మన్ రాంచందర్

**సూర్య- నవీపేట్**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందండి అని నిజామాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ జంగిటి రామచందర్ అన్నారు. మండలంలో గల బినోల, నందిగాం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం భూమేశ్వర్ గౌడ్, మాజీ సర్పంచులు లావణ్య, బోయిడి శ్రీనివాస్, భూంరావు, పెద్దోళ్ళ పోశెట్టి, సాయినాథ్, పోశెట్టి తో పాటు ఐకెపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో భాగ్యస్వాములు కావాలి

**సూర్య రెంజల్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగ్యస్వాములను కావాలని ఆకాంక్షి ంచారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సాటాపూర్ పంచాయతీ కార్యదర్శి సాయిలు ఉద్యోగి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచులు జావిదొద్దీన్, ఎకర్ పాషా,నాయకులు మేక సంతోష్, సాయరెడ్డి, నరసయ్య, నంద కుమార్, రాఘవేందర్, ఎంఎల్ రాజు, వైస్ ఎంపీపీ యోగేష్, లచ్చువార్ నితిన్, గోపికృష్ణ, కార్తీక్ యాదవ్, గైని కిరణ్, దళిత సంఘాల నాయకులు సురేష్, సాయిలు, రాకేష్, చైతన్య, నాగరాజు, రాములు, సాయికుమార్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణనియం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాగయ్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారతదేశ ప్రజలకు 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన వర్గాల అన్ని కుల సంఘాలకు కులాల ఆశాజ్యోతి ఆయన చేసిన సేవలు పోరాటాల వల్లనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు ఆయన ప్రాణం త్యాగం చేసి అన్ని హక్కులు తెచ్చి పెట్టిన ఘనత జోహార్ జోహార్ బాబాసాహెబ్ అంబేద్కర్ జోహార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు అన్ని పొలాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్క విద్యార్థి అయినంత మేధావులు కావాలని కోరుతున్న ఆరు బాగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వల్ల ఐక్యత వర్ధిల్లాలి జోహార్ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ అమరహే అమరహే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమరహే జై భీమ్ జై మాదిగ. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పద్మశాలి మహిళాఅధ్యక్ష ఉపాధ్యక్షురాళ్ళుగా నామ విజయ లక్ష్మి, మ్యాథరి సుజాతలు ఏకగ్రీవంగా ఎన్నిక ...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి అధ్యక్షులు విద్య రవికుమార్ నేత ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేయ మందిరం లో సోమవారం జరిగిన సమావేశంలో నూతన మహిళ కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళ అధ్యక్షురాలు నామ విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు మ్యాతరి సుజాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం నేత, ఉపాధ్యక్షులు షేర్ల సోమేశ్వర్ నేత, పాండి పెద్ద మనుషులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు, పద్మశాలి మహిళ: అధ్యక్షురాలునామ విజయ లక్ష్మి ఉపాధ్యక్షురాలుమ్యాతరి సుజాత శేర్ల రూప ప్రధానకార్యదర్శితమ్మల లాస్య కోశాధికారి గూడ మానస కార్యదర్శులు తమ్మల గాయత్రి కె.వి మాలతి సామల లలిత అందె మమత సహాయకార్యదర్శులు తాటిశెట్టి రజిత మూడ కృష్ణ వేణి పద్మ పద్మావతి సామల వనజ ఆడిటర్ కోడూరి రాజ్యలక్ష్మి న్యాయసలహాదారులు పద్మ సౌజన్య ముఖ్యసలహా దారులుగూడ రాజేశ్వరి డైరెక్టర్లు సామల సవిత దేశపతి హేమలత పద్మ లక్ష్మీ గోస్కేలావణ్య గోస్కే సుజాత గడ్డం నికిత విద్య పావని పద్మ మధుమిత నామ పావని చిలువరి సప్న నాగుల వరలక్ష్మి లను ఏన్నుకున్నట్లు తెలిపారు, అనంతరం నూతన పద్మశాలి అధ్యక్షా అధ్యక్షురాలు నామ విజయలక్ష్మి, మ్యాథరి సుజాత ఇలాంటి మండల పద్మశాలి మహిళలు ఉద్దేశించి మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీ మహిళలు ముందడుగులో ఉన్నారని వారితో పాటు మన ఎల్లారెడ్డి మండల పట్టణ పద్మశాలి మహిళలు అభివృద్ధిలో ముందడుగు వేయాలని రాజకీయంగా మరియు పద్మశాలీల అభివృద్ధి కొరకై ఎల్లవేళలా పాటుపడతామని వారి సందర్భంగా తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్**

**సూర్య నిజాంసాగర్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్‌లు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పండరి, మునీర్, అజయ్ రెడ్డి, జగన్ లక్ష్మయ్య సార్, గాండ్ల రమేష్, అనీస్, జమీల్, సాయిలు,బంగ్లా ప్రవీణ్, చాకలి సాయిలు మంద బలరాం బొజ్జ అంజయ్య, రాము రాథోడ్, సాలె నరేష్, బ్రహ్మం, చాంద్ పాషా అంజయ్య, విట్టల్, లక్ష్మీనారాయణ లతోపాటు తదితరులున్నారు.

## బడా భీంగల్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం బడా భీంగల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భీమ్‌గల్ ఎస్సై జి.మహేష్ పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామప్రజలకు,మండల ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని,పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి రక్తదానం చేశారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్.**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరగనున్న బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఆయన సోమవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని రామ్ ప్రతాప్ థియేటర్ లో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కేసీఆర్ బహిరంగ సభకు ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి సుమారు 3500 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లనున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవుతుందని ఆయన విమర్శించారు.కేసిఆర్ ప్రభుత్వం హయిపస్తుతం పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణ, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మోతే శ్రీనివాస్, నాయకులు వంశీ కృష్ణ గౌడ్ , వెంకట్ రెడ్డి , ఫరీద్, బాబురావు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట మండలంలోని సోమవా రం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవా లను మండల అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలం లోని లింగంపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నేత, జై భీమ్ దల్ నేత నిరుడి రాజన్న ఆధ్వర్యంలో జిల్లా సరిహద్దు గ్రామమైన పోచారం గ్రామం నుంచి మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మండ లంలోని వాడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ విగ్రహ దాత జితేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో పలువురు నేతలు మాట్లాడుతూ బీద ,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి



బి ఆర్ అంబేద్కర్ అలుపెరుగని కృషి చేశా రని కొనియాడారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాబురావు, మాజీ జడ్పీటీసి జయరాజ్, అంబేద్కర్ సంఘాల నాయకులు రవీందర్ , లింగంపల్లి రాజు, పోచయ్య, మండల జై భీమ్ దళ్ సభ్యుడు బాబురావు, సంజీవులు, జీవరత్నం, యాదగిరి, వెంకటి, పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఫ్లెక్సీ వివాదం

**సూర్య, లింగంపేట్**



అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఫ్లెక్సీ వివాదం చోటుచేసుకుంది.స్థానికులు చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.లింగంపేట్ మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మాజీ ఎమ్మెల్యే సురేందర్,ఎమ్మెల్సీ కవిత ఫోటోలు ఉన్నాయి.అంబేద్కర్ విగ్రహం ప్రక్కన రాజకీయ నాయకులు ఫ్లెక్సీ తొలగించాలని పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ తొలగింపు సమయంలో వివాదం రాజుకుంది. ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ తమపై దురుసుగా ప్రవర్తించాడని అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు చౌరస్తాపై ఆందోళన చేపట్టి పోలీసులతో వాగ్వాదానికి దిగారు.పోలీసులపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు డిమాండ్ చేస్తూ నాలుగు గంటలు చౌరస్తాలో ధర్నా చేపట్టి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ధర్నా సందర్భంగా ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మార్గం రాంజీ, అడ్విలింగాల్ గ్రామానికి చెందిన ఆదిల్: 14 న అర్ధరాత్రి 12.00 గంటల తర్వాత పోసానిపల్లి గ్రామ శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్ లలో లక్ష్మాపూర్ గ్రామానికి తరలిస్తున్నారనే సమాచారంమేరకు మార్గమధ్యలో అడ్విలింగాల్ గేట్ వద్ద ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ సిబ్బంది తో ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన నాయకులు

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులైన కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్, పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి విడివిడిగా విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అనే నినాదాలు చేస్తూ పార్టీలపరంగా నివాళులు అర్పించారు. ఈ జయంతి వేడుకల్లో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫీడర్ బ్రేకర్‌తో 24 గంటల కరెంట్

**-ఎస్ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య, లింగంపేట్**



ఫీడర్ బ్రేకర్ తో గ్రామానికి 24 గంటల కరెంట్ ఇవ్వడం జరుగుతుందని కామారెడ్డి ఎస్ఈ శ్రావణ్ కుమార్ అన్నారు.ఆయన సోమవారం లింగంపేట్ మండలంలోని ఐలపూర్ సబ్ స్టేషన్ లో నూతన ఫీడర్ ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దీంతో గ్రామానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయవచ్చన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఈ విజయ సారధి,ఏడిఈ చీకోటి మల్లేష్,లైన్మెన్ మోతిలాల్,అసిస్టెంట్ లైన్మెన్ ఆదిరెడ్డి,మల్లయ్య, ఆపరేటర్ సాయిలు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తహసిల్దార్ బిక్షపతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు సురేఖ, మల్లేశం, వెంకట్, శ్రీను,శ్రీకాంత్ లతోపాటు సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగుల తల్లిదండ్రులకు సన్మానం

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ యువకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్నందున వారి తల్లిదండ్రులకు యువజన సంఘాల సభ్యులు శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. యువజన సంఘం అధ్యక్షులు కూతురు దిలీప్,ఉపాధ్యక్షుడు నరేష్,ప్రధాన కార్యదర్శి అజీమ్, గ్రామ యువకుడు దయానంద్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం భారతదేశంలో ప్రతి ఒక్కరికి రక్షణ కవచంలా మారిందని ఆయన రాసిన రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఎందరో ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. కావున మనము ప్రతి సంవత్సరం ఆయనకు గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు శ్రీ వర్ధన్, జాకోబ్ సాయి, గద్దల గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కన్నె సురేందర్,సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి,ఉపాధ్యక్షుడు మోహన్, క్యాషియర్ హరీష్,కార్యదర్శి పర్స నవీన్,కండె కాంతయ్య,సోమిడి దేవీదాస్, చెప్పాల గణేష్, గాడాల ప్రసాద్,జేజే నర్సయ్య,అనంత రావు తదితరులు పాల్గొన్నారు.

**- మాల సంక్షేమ ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్నదానం**

పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మాల సంక్షేమ ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బట్టు అనిల్,మేకల శ్రీనివాస్,బట్టు సునీల్,తుమ్మ సుఖేష్, పర్స విఘ్నేష్,దయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు